# మానవత్వం

ఒకవైపు ఎండవేడిమి విపరీతంగా ఉన్నా వాడలోని జనమంతా వాడలాగే అరుస్తున్నారు. నిప్పులు చెరిగే ఎండలో రక్త సిక్తవాని రూపం చూసి నాలాంటి వారు పాపం అనుకోకుండా ఉండలేరు. మొండి కత్తితో చేతిపై గాయం చేసుకుంటూ, ఆ రక్తాన్ని చేటలోని పనివానిపై పడబోస్తూ భీభత్సాన్ని సృష్టిస్తున్నాడు. పెద్దమ్మ వాడికి బిచ్చం వేయం పో అంటుంది, ఆ వాడలోకి పెద్దమ్మ అయిన పెద్దమ్మ. ఆ వాడ జనమంతా పెద్దమ్మ మాటను వేదంగా భావిస్తారు.

ఆ వాడలో ఏం విశేషం జరిగినా పెద్దమ్మ హాజరవుతుంది. ఆ వాడ స్త్రీలకు ఏ సలహా అవసరమైనా పెద్దమ్మను అడుగుతూ వుంటారు. నోరు విప్పితే ఎదురు నిలవగల ధైర్యం ఎవ్వరికీ లేదు. పిల్లలు హర్షధ్వనాలు చేస్తూ అరుస్తున్నారు. వాడి పెళ్ళాం వాడిపోయినట్లుంది. భారంగా డోలుపై చేయి ఆడిస్తూంది. వీరావేశంతో అరుస్తున్న పెద్దమ్మ అరుపులు ఆకాశాన్ని అంటుతున్నాయి.

నేను బంగళాపై ఇదంతా అలకిస్తున్నాను. వాడు కోడిగ్రుడ్డునుండి తేళ్ళను రప్పించాడు కాని అచట జనాన్ని ఇంకా మెప్పించలేక పోతున్నాడు. వాడి చేతులో ఉన్న హంటర్ లాంటి ఆయుదంతో శరీరంపై కొట్టమంటూ గాలిలో విదిలిస్తున్నాడు. ఏదేదో అరుస్తు వారి హృదయాలను నయాన్నా, భయాన్నా, ఆకట్టుకుని ఆ పూట గడిపేటట్లు చేసుకునే ప్రయత్నంలో ఉన్నాడు. పెద్దమ్మ నోరునెత్తిన పెట్టుకుని ఆటగాణ్ణి తిట్టుతున్నా ఆవిడను అదేమిటా అని ఎవరూ అడగడం లేదు.

భయపెట్టి భిక్షంపొందే ప్రయత్నం ఫలించకపోయేసరికి వాడు ప్రతిమాలే ధోరణికి దిగాడు. హైరానా పడుతూ అందరిముఖాలు దీనంగా చూస్తు, ప్రాదేయ పడుతున్నాడు. నాకు వాడిమీద జాలిగా పెద్దమ్మమీద ఆవేశం కలిగి అక్కడికెళ్ళాను. అబ్బో చిన్నబాబుగా రొస్తున్నారు అని.

తలోవైపు తప్పుకున్నారు. నా ముందున్నది ఆ ఆర్తనాదాల ఆత్మబంధువులు. తాబట్టిన కుందేలుకు మూడేకాళ్ళు అనే పెద్దమ్మని వాడికి భిక్షం పెడితే మనం పేదవారవుతామా? అన్నాను. నీకేం తెల్సు బాబు పసివాడివి, వీడి చేతులు మాటలు చూచి జాలిపడుతున్నావు. వాడు ఆ పసిబిడ్డను అలా బాధించేదాని బదులు ఇద్దరూ చేరి ఏ కూలిపనో చేసుకోరాదూ? వారు కన్న తన పసిబిడ్డను వారే హింసించుకుంటే ఆ పసివాని ఆక్రందనతో తమ కడుపునింపుకునే ఈ కసాయివాళ్ళకు భిక్షం పెట్టకూడదు. నీకు తెలియదు గాని ఈ కిరాతుకులు ప్రొద్దంతా ఇలా తిరుగుతూ, రాత్రుళ్ళు ఊళ్ళు దోచుకుంటారు. వాడి శరీరాన్నీ వాడి పిల్లల శరిరాన్నీ కోసుకునే ఈ కసాయివాళ్ళు పరాయి ప్రాణాలు తీయడానికి వెనుకాడరు. వాన్ని చూడు, వాడి ముఖం చూడు, వాడి ముఖంలో ఏ మాత్రమైనా మనిషి లక్షణాలు ఉన్నాయా? నరరూప రాక్షసులు మానవత్వం లేని ఇలాంటి వారిని మాడ్చి చంపాల్సిందే!

ఇక నేనేమి చెప్పాలి ఆమెకు? చిచ్చు పిడుగులా ఎగిరెగిరి పడుతున్న ఆవిడ ముందు నా మానవత్వం ఆలమంటింది. ఆ సమయంలో ఆవిడదే మానవత్వం అనిపించింది చూచే పిచ్చి జనానికి.

రచన :

శ్రీ చందా రవీందర్ బి.కాం.